## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుంది

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



4 లో


# సూర్య

స్వేచ్ఛ దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 14 | జూన్ | 2024 | పేజీలు : 10




# ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటా

ఏ సమస్యలున్నా ప్రజలు నిరభ్యంతరంగా సంప్రదించవచ్చు

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 13, మేజర్ న్యూస్ : ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలున్నా ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ ఓ సిటి లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ ప్రజల నుండి విజ్ఞప్తులను మిగతా 8లో..

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రతి పేదవాడికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం

విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉంది

ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్‌గా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తి

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 13 (మేజర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు మిగతా 2లో..



## ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

8 లో

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

## అలక చెందిన దొమ్మటి

బుజ్జగించిన ఇనగాల

ఎమ్మెల్యే రేవూరి సాక్షిగా

సొంత గూటిలోనే విమర్శల వర్షం

2 లో





కష్టపడి చదివితే

## విజయం మీదే

ఎస్పీ కిరణ్ ఖరే

2లో..

నిరుద్యోగ యువకులకు స్టడీ మెటీరియల్ అందజేత

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

మొదటి పేజీ తరువాయి..

గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం, ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్దులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాదిస్తున్నారని, మహనీయుల జీవిత చరిత్ర, వారు చేసిన కృషి, సాధించిన విజయాలు విద్యార్దులకు పాఠ్య అంశాలుగా బోధించాలని మంత్రి





సూచించారు. గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్య ద్వారా వచ్చే విజ్ఞానాన్ని ఎవరు దోచుకోలేరని, విజ్ఞానం తరగని నిధి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాలు విద్యార్దులకు అందుబాటులో ఉన్నారని , పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాటశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కొరకు జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు. 2024-25 విద్య సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏక రూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటికోసం ప్రభుత్వం ఒక జతకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం ఈ విద్య సంవత్సరంలో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా మౌలిక వసతుల కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లను నూతనంగా నియమించి మౌలిక వసతుల కల్పన కొరకు సుమారు 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నాం అని పాఠశాలలో 95% పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డు లు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్దులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి లక్ష్య సాధనకు కృషి చేసి తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విద్యను అభ్యసించాలని విద్యార్దులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి, డిఈఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎంఈఓ లు, విద్యార్థిన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే విజయం మీదే

### ఎస్పీ కిరణ్ ఖరే



కాటారం, జూన్ 13, మేజర్ సూర్య న్యూస్: పోటీ ప్రపంచంలో కష్టపడే వారిని విజయం వరుస్తుందని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే అన్నారు. కష్టించి చదివితే ఉద్యోగాలను తప్పక సాధించవచ్చునని స్పష్టం చేశారు. కాటారం మండల కేంద్రంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సహకారంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 60 మంది నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరె మాట్లాడుతూ పేదరికంతో పోటీ పరీక్షలకు దూరమవుతున్న అటవీ గ్రామాల నిరుద్యోగ అభ్యర్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్తమ అధ్యాపకుల చేత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువత మంచి స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వం ఉద్యోగం పొందడం అంత సులువు కాదని తెలిపారు. దృఢ సంకల్పం, పక్క ప్రణాళికతో పట్టుదలతో చదివితే విజయం వరిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత తల్లిదండ్రుల కలలను సహకారం చేయడంతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కాటారం అధ్యక్షులు శ్రీశైలం, సీఐ నాగార్జున రావు, రాజేశ్వరరావు, ఎస్సైలు అభినవ్, భవాని సేన, నరేష్, మహేందర్, నిరుద్యోగ యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అలక చెందిన దొమ్మటి

పరకాల రూరల్ జూన్ 13 , మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లె గ్రామ శివారులోని లలిత కన్వర్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ విజయోత్సవ అభినందన సభ కూడ చైర్మన్ పరకాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇనగాల వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాకముందే సమావేశం ప్రారంభంలోనే పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సాక్షిగా సమావేశంలో ఫోటో కాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీలో కొందరు మండల నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ఎమ్మెల్యే తో వాగ్వివాదానికి దిగారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అంద రూ సమానమే ఫోటో కాల్ పాటించకుండా ఎవరూ లేరు. కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న సంఘటనలు జరిగిన సీనియర్ నాయకులు సదురుకోవాలని అలక చెందకూడదని బుజ్జగిస్తూ దొమ్మటి సాంబయ్యకు సర్ది చెప్పిన ససేమిరా అంటూ ఎమ్మెల్యే రేవూరి మాటలు తుంగలో తొక్కి స్టేజి పైకి రాకుండా కిందనే కూర్చున్నారు. అలక చెందిన దొమ్మటి సాంబయ్య దగ్గరికి కూడా చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి వెళ్లి బుజ్జగించి స్టేజ్ పైకి తీసుకువచ్చారు. 20 నిమిషాల పాటు విజయోత్సవ అభినందన సభ జరుగుతుందా... లేదా అని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల





లో అయోమయం నెలకొంది . ఇంతలోనే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అభినందన సభకు హాజరై స్టేజ్ పైకి రావడంతో మాటల వర్షం ముగింపు జరిగింది. స్టేజిపై కార్యకర్తల సాక్షిగా దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఫోటో కాల్ పాటించకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి జరిగిన పరిణామాలు తెలంగాణలో కూడా జరుగుతాయని ఎవరికి ఈ అధికారం రావాలన్నా కార్యకర్తలే మన బలం మన ధైర్యం అని అన్నారు. పదవులు రాగానే ఇష్టమైన రీతిలో వ్యవహరించరాదని పేర్కొన్నారు. ఇదే మొదటి స్పీచ్ ఇదే చివరి స్పీచ్ అవుతుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సాక్షిగా ఆయన మాట్లాడారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు మొదలైందా అనే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో గుబులు మొదలైంది. పరకాల కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడే ఇలా ఉంటే స్థానిక సంస్థ ఎన్నికలలో వర్గ పోరు ఎలా ఉంటుందని లలిత కన్వెన్షన్ హాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. లలిత కన్వెన్షన్ హాల్లో జరిగిన రచ్చ నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది.

# రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి



**నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం**

**నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో 2500 మందికి రక్తదానం**

**నిరుపేదలకు, గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ**

**పేదలకు అండగా నేతాజీ సర్వీస్ టీం సేవలు**

**వాట్సప్ గ్రూప్ లో రక్తదాతల సమాచారం**

**నేతాజీ సర్వీస్ టీం సేవలకు పలు అవార్డులు**

**దాతలు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు**

**నేతాజీ సర్వీస్ టీం వ్యవస్థాపకులు మొగసాని శంకర్**




గీసుగొండ జూన్13 (సూర్య) : 'రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి' అనే నినాదంతో అందరిని చైతన్య పరుస్తున్నాడు మొగసాని శంకర్.వివరాల్లోకి వెళితే మండలంలోని ఊకల్ హవేలి గ్రామానికి చెందిన మొగసాని శంకర్ ప్రభుత్వ పాఠశాలలోని ఎం.ఈ.ఓ కార్యాలయంలో కాంట్రాక్ట్ అటెండర్ ఉద్యోగం చేస్తూ పేదలకు ఏదయినా సేవ చేయాలనే లక్ష్యంతో 2013 సంవత్సరంలో నేతాజీ సర్వీస్ టీం ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు.అత్యవసర సమయంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతుండటం చూసి ఎలాగైనా రక్తం అందించాలనే సంకల్పంతో రక్తదాతల వివరాలు సేకరించి గ్రూప్ ఏర్పాటు చేసి రక్తం కావలసినవారు నేతాజీ సర్వీస్ టీంను సంప్రదించేలా ఏర్పాటు చేశాడు.నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నేతాజీ సర్వీస్ టీం వ్యస్థాపకులు మొగసాని శంకర్ మాట్లాడుతూ చాలా మంది రక్తం దొరకక ప్రాణాలు కొల్పుతుండటం చూసి చలించానని,ఎలాగైనా రక్తం అందుబాటులో అందించడానికి తన మిత్రులు,సభ్యుల సహకారంతో నేతాజీ సర్వీస్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత 12 సంవత్సరాలుగా అనేక మందికి రక్త దానం చేస్తూ,తన తోటి వారితో రక్త దానం చేపిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 24 సార్లు రక్త దానం,4 సార్లు ప్లాస్మా దానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.20 కి పైగా వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటు చేసి,రక్తం కావాలని ఫోన్ చేస్తే ఏ సమయంలో అయిన వారికి రక్త దానం అందిస్తున్నామని తెలిపారు.25 మంది తో ఏర్పాటు చేసినటువంటి నేతాజీ సర్వీస్ టీం మెంబర్స్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి రక్త దానం చేస్తూ,ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. అవార్డులు.. రివార్డులు..తమ సేవలను గుర్తించి జాతీయ ఉత్తమ సేవ రత్న,స్ఫూర్తి శిఖర జాతీయ విశిష్ట సేవ పురస్కార్ ,మహానంది,అంతర్జాతీయ మథర్ తెరిస్సా, డా.బి.ఆర్ అంబేద్కర్ సేవా పురస్కార అవార్డులు పొందినట్లు తెలిపారు.మాజీ కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.సముద్రాల వేణుగోపాల చార్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిప్ విప్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.తమ టీం సభ్యుల సహకారం, ప్రోత్సహం తోనే సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో బాధపడుతున్న వారికి 50 మందికి పైగా నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో ప్లాస్మా దానం చేశామని,ప్రతి సంవత్సరం గుత్తికోయ గిరిజనులకు చదువుపై అవగాహన కల్పిస్తూ,వారికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వందకు పైగా అన్నదానాలు,2500 మందికి పైగా రక్తదానం చేసినట్లు చెప్పారు.రక్తం కావాల్సిన వారు 99662 80108 కి కాల్ చేయొచ్చని తెలిపారు.సేవా కార్యక్రమాల్లో దాతలు తోడ్పాటు అందించాలని కోరారు

# డెలివరీ బాయ్స్ జాబ్ మేళా




మహబూబాబాద్, రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా లో ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు డెలివరీ బాయ్స్ గా పని చేయుటకు 10వ తరగతి ఆపైన విద్యార్హత కలిగి ఉండి 18 సంవత్సరాలు పైబడిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు శుక్రవారం న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆర్. డి.ఎన్.వి రామకృష్ణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్ఆర్ మేనేజర్ బి. జ్ఞాన కీర్త్ ఫోన్ నెంబర్ 8374054911 లో సంప్రదించి వివరాలు పొందగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ జూన్13 మేజర్ న్యూస్ (సూర్య) ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని ఇటీవల మరియపురం గ్రామం రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవార్డు పొందిన విషయం విదితమే.కాగా మరియపురం గ్రామానికి అవార్డు రావడానికి కృషి చేసిన సర్పంచ్ బాలి రెడ్డి,కార్యదర్శి స్వప్న ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి బాలి రెడ్డి ఎంతో కృషి చేశారని, ఇతర గ్రామాలు మరియపురం గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

మహబూబాబాద్, టౌన్, జూన్ 13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని 26వ వార్డు సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డును గురువారం సందర్శించి డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేసి సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి సిమెంట్ పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని, చివరగా వచ్చే సేంద్రియ ఎరువును నాన్ ఫుడ్ మొక్కలకు ఎరువుగా ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,డి ఇ ఉపేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ డౌలాగర్ స్వాతి శంకర్, తదితరులు ఉన్నారు.



## మృతి చెందిన కార్మికుల కోసం న్యాయం చేయాలని ఉద్యమిస్తే అక్రమ కేసులు పెడతారా

**అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్**




మహబూబాబాద్, రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): గురువారం కోర్టుకు హాజరైన బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్,సిపిఐ నేతలు రాజస్థాన్ వలస కార్మికుడు పురోహిత్, ముడుపుగల్ కార్మికుడు భూముల వీరన్న లు నాటి మాజీ ఎమ్మెల్యే ఇంటిపై పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణిస్తే అతనికి ఆ ఇంటి యజమాని మాజీ ఎమ్మెల్యే న్యాయం చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ , ఏఐటీయూసీ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తే అక్రమంగా కేసులు కేసులు పెట్టారు. ఈ కేసులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ నాడు పెయింటింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు పెడతారా అన్నారు మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే నాడు నాయకులు ప్రజలపై అక్రమంగా లాటి చార్జ్ చేశారన్నారు అప్పటి కేసులలో భాగంగా కార్మికులకు న్యాయం కోసం పోరాడిన నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. హాజరైన వారిలో సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్ ,తండ పెద్దులు ఇంద్రారెడ్డి భూముల బిక్షపతి, రాందాస్, చంద్రమౌళి యాస మధు బొడ్డు పెళ్లి యాకయ్య రాజు హాజరైనారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా

**వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య**

**జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుంది**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఎంపి, ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని**

**జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించాలి**

**గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు**



హనుమకొండ , జూన్ 11, మేజర్ న్యూస్: జర్నలిస్టుల సమస్యలను తన దృష్టికి తీసుక వస్తే పరిష్కరించేందు కు సిద్దంగా ఉన్నానని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్



ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ 2024 నిర్వహించారు. ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించిన 3 కే రన్‌ను వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సద య్య , ట్రెజరర్ అమర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటీ పడుతూ పని చేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను తన దృష్టికి తీసుక వస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నానని ప్రకటించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకుసిద్దంగా ఉన్నారని చెప్పారు. ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తాను మేయర్ ఉన్నప్పుడు జర్నలిస్టుల కు శాయ శక్తులా పని చేశానని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు క్లబ్ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ఎంపి డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే నాగరాజుల చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సద య్య, కోశాధికారి అమర్, ఐజేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, 143 జల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వాహన మరమ్మత్తు పనుల్లో వేగం పెంచండి

**మేయర్ గుండు సుధారాణి**



వరంగల్ టౌన్, జూన్ 13, మేజర్ న్యూస్: వాహన మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్డును గురువారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాలకు కొనసాగుతున్న మరమ్మత్తుల నిర్వహణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తుల కోసం షెడ్డు కు వచ్చే వాహనాలను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి పంపించాలని అన్నారు. మరమత్తుల కోసం వాహన షెడ్డులోకి వచ్చే వాహనాల మరమత్తులు నమోదు రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి నిర్వహణ తీరును సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ మూలంగా 44 వాహనాల మరమ్మత్తులో కొంత జాప్యం జరిగిందని ప్రస్తుతం కొనసాగుతున్నాయని అధికారులు మేయర్ కు వివరించగా, వాహనాల లేమి వల్ల శానిటేషన్ పై ప్రభావం ఉంటుందని , అందువల్ల త్వరితంగా రిపేరింగ్ లు పూర్తి చేయాలనీ మేయర్ సూచించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వాహన షెడ్డులో ఏర్పాటు చేయనున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులు ఇప్పటికే పూర్తి అయినప్పటికీ అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణ పనులు ఎలక్షన్ కోడ్ మూలం గా పెండింగ్ లో ఉన్నందున వెంటనే పూర్తి చేసి ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పని చేయు స్థితి లోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ ను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ సంజయ్ కుమార్, డి ఈ సంతోష్ బాబు ఏఈలు మేనక, సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



## ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ టౌన్, జూన్ 13, మేజర్ న్యూస్: బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదనవు కలెక్టర్ జీ. సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. రానున్న బక్రీద్ నేపథ్యంలో ముస్లిం మతపెద్దలు, మున్సిపల్, పంచాయతీ, పోలీస్ అధికారులతో గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 17 న బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులు, ఈద్గా, కబ్రిస్తాలో శానిటైజేషన్ మౌలిక వసతుల కల్పనతో పాటు తగినంత లైటింగ్, పటిష్ట పారిశుధ్యం చేయాలన్నారు.వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలన్నారు. పండుగ కోసం వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పోస్టులపై నిర్ధారణ చేసుకోవాలని, ఎవరూ తొందరపడవద్దని అధికారులకు సూచించారు. కబేలాల నిర్వాహకులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. పండుగ ముగిసే వరకు మున్సిపల్, పంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక కార్యక్రమా లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సౌజన్య, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, ఆర్డీఓ సిదం దత్తు, ఎమ్మార్వో ఇక్బాల్, మైనార్టీ మత పెద్దలు దర్శన్ సింగ్, ఫుర్ఖాన్, పోలీస్ అధికారులు, మునిసిపల్ ఉప కమిషనర్లు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గుర్రంపేట ఎస్సీ కాలనీవాసులకు న్యాయం చేస్తాం

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

భూపాలపల్లి రూరల్ జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య: గుర్రంపేట ఎస్సీ కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు లోని ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయబ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గుర్రంపేట గ్రామ ఎస్సీ కాలనీకి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇళ్లను కలెక్టర్



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ లో బాంబు పేలుళ్ళ సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు, ఆర్డిఓ, ఎంపిడిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శితో



పాటు ప్రజలు పాల్గొని పరిశీలించి ఎంత మేరకు ఈ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుంది, ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగిలి పోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, పెద్ద పెద్ద బొగ్గు పెల్లలు పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయి కదా నిజమా కాదా చెప్పాలని సింగరేణి అధికారులకు సూచించారు. సింగరేణి అధికారులు డేంజర్ మార్కు కు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్లు వస్తున్నాయని దానికి



సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ ఉపరితల గానీ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డి గాని పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఇళ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. నిర్దేశిత కొలతల ప్రకారం గడ్డి గాని పల్లి గ్రామస్థులకు నష్టపరిహారం అందించి ఆర్ అండ్ అర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మొరం తవ్వకాలు నిలిపివేత

పర్వతగిరి (జూన్ 13 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం ఏనుగల్లు పెద్ద చెరువు, సాకరి బోర్డు (గుట్ట) వద్ద అక్రమ మొరం దందాపై ఇరిగేషన్ ఆఫీసర్లు ఎట్టకేలకు గురువారం సంఘటన ప్రదేశాలను సందర్శించారు. ప్రస్తుతం మొరం తవ్వకాలను నిలిపివేసినట్లు ఐబి డి ఈ. రాజు తెలిపారు. తమ సిబ్బందిని అక్కడికి పంపించినట్టు పర్మిషన్ తీసుకున్న తర్వాతే వర్క్ చేసుకోమని చెప్పినట్లు వివరించారు. గత 15 రోజుల నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఓ కాంట్రాక్టర్ కట్ట వెడల్పు కోసం మొరం వాడుకోవడం, మట్టి వ్యాపారులు రాత్రిపూట మట్టిని అమ్ముకోవడం పై వివరణ కోరగా... జరిగిందాని గురించి వదిలిపెట్టండి... ప్రస్తుతం పిఆర్ నుంచి పర్మిషన్ తీసుకుంటారట అప్పుడే మట్టి తరలించుకోమని చెప్పామని తెలిపారు. కాగా ఇదంతా ఇరిగేషన్ ఆఫీసర్లకు తెలిసే నడుస్తుందని, అయినా సంబంధిత కాంట్రాక్టర్, మట్టి వ్యాపారులపై ఇరిగేషన్ ఆఫీసర్లు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ ఆఫీసర్లు లంచాలు తీసుకుని డిపార్ట్మెంట్ కు వచ్చే రెవిన్యూ ను నష్టపరుస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆఫీసర్లు స్పందించి సంబంధిత కింది స్థాయి ఇరిగేషన్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్ , అక్రమ మట్టి వ్యాపారుల పై



చర్యలు తీసుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.



## పాలకుర్తి నియోజక వర్గం అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే అడుగులు

### సి.ఎం.రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి దీపాదశ్ మున్షీ నీ.కలిసిన ఏం.ఎల్.ఏ



.తొర్రూరు జూన్.13. మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలనీ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై పాలకుర్తి ఎమ్మెల్యే, మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించారు. పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ల ను మంజూరు చేయాలని విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కోరామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఝాన్సీ రెడ్డి తెలిపినారు. పాలకుర్తి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా దృష్టి పెట్టామని తెలిపినారు పాలకుర్తి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలలను మంజూరు చేశామని కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ నికలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించామని తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### రెండు వందల లీటర్ల షుగర్ పానకం ధ్వంసం

### పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ

పరకాల, జూన్ 13, మేజర్ న్యూస్: గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని రెండు వందల లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి ఒకరిని అరెస్ట్ చేసి తహశీల్దార్ ఎదుట బండోవర్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ పి. తాతాజీ తెలిపారు. ఎక్సైజ్ సిఐ తాతాజీ వివరాలు వెల్లడిస్తూ పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులో





గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రెండు వందల లీటర్ల గుడుంబా తయారికి నిల్వ ఉంచిన షుగర్ పానకం ను ధ్వంసం చేసి అల్లె రాజు ను అరెస్ట్ చేసి పరకాల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి , కాని స్టేబుల్స్ ప్రశాంత్, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**బండి సంజయ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తోట సంపత్ కుమార్**

మహబూబాబాద్, రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్ తోట సంపత్ కుమార్ గురువారం రోజు ఢిల్లీలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ తోట సంపత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు గర్వించదగ్గ తెలంగాణ ముద్దుబిడ్డ అలుపెరుగని నాయకుడు ప్రజల ప్రజల వెంట ఉండి అనేక పోరాటాలు పోరాడి ప్రజల మనల్ని పొంది తెలంగాణ లో బిజెపి పార్టీ బలోపేతానికై కృషిచేసి పార్టీని ఉన్నత శిఖరాలకు చేర్చి ఊరు ఊరునా పల్లె పల్లెనా బీజేపీని గుర్తుండేలాగా సామాన్యునికి బిజెపిపై అవగాహన కల్పిస్తూ అనేక చైతన్యమైన కార్యక్రమాలను ఏర్పాటు చేసి అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల కోసం జీవించే నా వ్యక్తి బండి సంజయ్ ఇప్పుడు కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ కోసం పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి అని ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని వ్యక్తి అని కొనియాడారు .



# ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

**కళ్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర**

చిట్యాల, జూన్ 13 మేజర్ న్యూస్: ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తానని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి ఒక లక్ష వేయి 116 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద, జడ్పీటీసిలు గొర్రె సాగర్, పు లి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, తహశీల్దార్ కాజా మొహియుద్దీన్, డిప్యూటీ



తహశీల్దార్ రామ చంద్రరావు, సీనియర్ అసిస్టెంట్, సాయి జయంత్, గిర్దవార్ బస్కర్ల రాజు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు, అప్పం కిషన్ గూట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## బోగ్ బండారో కార్యక్రమం

కురవి జూన్ 13, మేజర్ న్యూస్ (సూర్య): గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ బుడియా బాపు మహాపూజ భోగ్ బండారో కార్యక్రమంను గురువారం కురవి మండలం బంచ రాయి తండా గ్రామం లో న సీతారాం సాదు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆంజనేయ స్వామి, సేవాలాల్ మహారాజ్, మేరమ అమ్మవారి ఆశీస్సులతో పాడి పంటలు పశుపక్ష్యాదులు గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేసి వేలాది మందికి అన్నదానం చేశారు.కార్యక్రమంలో సాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంగోత్ రాజు సాద్, బిచ్చ సాద్, వస్యా సాద్, బాలోజి సాద్, చిన్న, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



కురవి జూన్ 13, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కురవి మండల కేంద్రము నియోజకవర్గ కార్యాలయంలో గుడిసె వాసులతో సమావేశా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సి పి ఐ కురవి మండల పార్టీ తిర్లాపురం శివారులోని అసైన్డ్ భూమిని గుర్తించి సంవత్సరం క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలచే గుడిసెలను వేయించడం జరిగిందని ఇట్టి భూమిలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ పట్టాలు ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,పోగుల శ్రీనివాస్ గౌడ్,కురియాల వీరన్న, సత్యనారాయణ, పద్మావతి,నాగమణి, మల్లమ్మ,, రుక్మిణి ,రజిత,మంగమ్మరాధ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌పి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలను సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు

**ఆదివాసి భూ సమస్యను జటిలం చేస్తున్న రెవెన్యూ అధికారులు**

వెంకటాపురం నూగూరు జూన్ 13 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి ఆదివాసి సమాజానికి తెలంగాణ వల్ల ఉపయోగం శూన్యమని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు,వెంకటాపురం



మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 4 వ రోజుకు చేరుకుందిని దీక్ష శిబిరాన్ని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల ఉల్లంఘన జరుగుతుందని,ఐటీడీఏ. పరిధిలో గల ఆదివాసి గ్రామాల సమస్యలు భూ సమస్యలు ఏమాత్రం ఐటీడీఏ పీవోలు పరిష్కారానికి సొరవ చూపడం లేదని ఆదివాసులు భూ సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ఐటిడిఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో షెడ్యూల్ ఏరియాను చిన్న భిన్నం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని దరిద్రపు ధరణి పోర్టల్ ను తీసుకొచ్చి వలస గిరినేతరులకు పట్టాలు కట్టిపెట్టారని ఆరోపించారు. కొత్తగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు తూచా తప్పకుండా ఆ కమిటీ సిఫార్సులపైల్ ను పరిశీలించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకి న్యాయం జరగదు కాబట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏజెన్సీలో పర్యటిస్తే ఈ ప్రాంతంలో ఆదివాసులు ప్రత్యేకమైన గోండ్వానా దండకారణ్యం రాష్ట్రం కావాలని శ్రీకృష్ణ కమిటీకి వినతి పత్రం



ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు,ఆ కమిటీ రిపోర్ట్ లో ప్రత్యేక ఆదివాసి రాష్ట్రం కోసం రికమండేషన్ చేశారని అన్నారు,కొమరం భీం కాలని ఆదివాసి సమస్యను వెంటనే పరిష్కరించని యడల ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం త్వరలోనే చేపడతామని హెచ్చరించారు.ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి జిల్లా నాయకులు పూనెం ప్రతాప్ కొమరం భీం కాలని ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వర్షానికే రోడ్డెక్కిన డ్రైనేజి నీరు

నర్సంపేట : జూన్ 13 మేజర్ న్యూస్ ( సూర్య): పట్టణంలోని 23వ వార్డులో గాంధీబొమ్మ నుండి గంగపుత్ర సంఘం గల్లీకి వెళ్లే దారిలో చిన్న వర్షానికే మురుగు నీరు రోడ్డు ఎక్కాయి. ఈ వీధిలో ఒక వైపు మాత్రమే డ్రైనేజి కాలువ ఉండగా వర్షం పడిన ప్రతీ సారి మురుగు నీరు రోడ్డు మీద పారుతూ,లోతట్టులో ఉండే ఇండ్లల్లోకి వెళ్తున్నాయి. గంగపుత్ర సంఘం వద్ద కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన చిన్న పైపు ప్రస్తుత మురుగు ప్రవాహానికి





సరిపోవడం లేదు. పట్టణంలోని పలు వార్డుల్లో పాత వాటి స్థానంలో కొత్త డ్రైనేజీలను నిర్మించినప్పటికీ ఈ వీధిలో ఒక సైడ్ డ్రైనేజీ వేయలేదు. పాత కాలువ ఎత్తు తక్కువగా ఉండటం, రోడ్డుకు మరో వైపు కాలువ లేకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా రెండు వైపులా కొత్తగా నిర్మించి, నీరు వెళ్లేలా చిన్న పైపు స్థానంలో పెద్ద నాలా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



## ప్రైవేట్ స్కూల్‌లలో జరుగుతున్న పుస్తకాల దందాను అరికట్టాలి

### ఎంఈఓ రత్నమాలకు ఏఐఎస్బి వినతి

నర్సంపేట జూన్13 మేజర్ న్యూస్(సూర్య): నర్సంపేట,నెక్కొండ ,ఖానా పురం, చెన్నారావుపేట,దుగ్గొండి,నల్లబెల్లి పరిధిల లోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తూ పాఠశాల ఆవరణలో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయని ఏఐఎస్బి నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ రత్నమాల కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్ కన్వీనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్నటువంటి విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తూ అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను అంగడి సరుకు మాదిరిగా మార్చేశాయని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో సాగుతున్న పాఠ్య పుస్తకాల దందాను అరికట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చే స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతోటు గణేష్ పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కు ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆకుల రాజు

మహబూబాబాద్, రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): గురువారం మహబూబాద్ జిల్లా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు కార్యకర్తలు ఆంధ్ర ప్రదేశ్ విభజన ఉమ్మడి హక్కు చట్టం 2014 ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా అక్రమంగా వామపక్ష నేతల కార్యకర్తలపై లాఠీచార్జీ చేసి, అక్రమ కేసులు అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన నేపథ్యంలో నేడు వామపక్ష పార్టీల నేతలు కార్యకర్తలు మహబూబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు ఈ సందర్భంగా బి విజయసారథి ఆకుల రాజులు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తకుండా విభజన చట్టంలో హామీని నెరవేర్చలేదన్నారు బిజెపిపై బీఆర్ఎస్ కెసిఆర్ పై మోడీ మీరంటే మీరు చేయాలని పదేళ్ల కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం పట్టించుకోలేదన్నారు బిజెపి ఎంపీలు కనీసం పార్లమెంట్ లో బయ్యారం ఉక్కు పై మాట్లాడలేదని అన్నారు ఆందోళన నిర్వహించిన వామపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించారన్నారు వెంటనే వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంతో మాట్లాడి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేందుకు కృషి చేయాలని అన్నారు..



హాజరైన వారిలో వామపక్ష నేతలు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పెరుగు కుమార్ రేష పల్లి నవీన్ సమ్మెట రాజమౌళి సామ పాపయ్య వరి పెల్లి వెంకన్న చింతకుంట్ల వెంకన్న పోగుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్ మేక వీరన్న తండ మాధవి కనకం పద్మ ఉన్నారు.

## గుడుంబాస్తావరాలపై పోలీసుల దాడి

### 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 30 లీటర్ల గుడుంబా స్వాధీనం

### ముగ్గురు పై కేసు నమోదు ఎస్ఐ నగేష్



గూడూరు జూన్ 13 మేజర్ న్యూ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఎస్ఐ నగేష్ తమ సిబ్బందితో గురువారం రోజున మండలంలోని చిర్రకుంట తండ పూల్ సింగ్ తండా గ్రామాలలో దాడులు నిర్వహించారు ఈ దాడులలో 300 లీటర్ల బెల్లం పానకం 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ముగ్గురు పై కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసి అమ్మడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

### జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

మహబూబాబాద్, రూరల్, జూన్ 13,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 42 కేసులు నమోదు





చేయడం జరిగింది.అలాగే 1,60,800 రూపాయల విలువ చేసే 402 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 11,10,000 రూపాయల విలువ చేసే 11100 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ గారు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 142 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 42 కేసులు నమోదు చేసి, 402 లీటర్ల నాటు సారా, 11100 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గుడుంబా స్థావరాలకు చోటు లేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పటిక బెల్లం అక్రమ రవాణా పైన ద్రుష్టి పెట్టాలని అన్నారు. గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని అన్ని గ్రామంలో ప్రజలకు తయారీదారులకు అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ రైడ్స్ లో పాల్గొన్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు.

# ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు సిద్దం చేయాలి



ములుగు సూర్యప్రతినిధి జూన్ 13 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలను రూపొందించాలని పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఏఎస్పి ఏటూరు నాగారం మహేష్ బి గితే, డిఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క కూలంకశంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించడానికి అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. వర్షకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో జిల్లాలో ముంపునకు గురై ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, ఎన్నికల నేపథ్యంలో మూడు నెలల సమయం వృధాగా పోయిందని, వర్షాకాల సందర్భంగా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరదలు సంభవించే క్రమంలో ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా

**పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**

**స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి**

**సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి**

**వ్యాధుల నియంత్రణకు**

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలి**

చర్యలు చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒక మార్గం గుండా బయటకు వెళ్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వరద నీటిని దారి మళ్ళించే విధంగా సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆయా విభాగాల ఉన్నతాధికారుల తో సంప్రదించాలని అన్నారు. జిల్లాలో వరదల నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడాని కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాల న్నారు. పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సిద్ధం చేసే ప్రణాళికలు, అంచనా పనులు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వైద్యాధికారులు వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.అత్యవసర మందులు




అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారంలో అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని దృష్టికి వచ్చాయని పనులు వెంటనే పూర్తి చేయాలని లేకుంటే కాంట్రాక్టర్ లను తొలగించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపధ్యం లో గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ,ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వరద ముంపునకు గురికాకుండా ఏలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతంలో 2023 సం.లో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్, నేషనల్ హైవే, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ అధికారులు, 9 మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## ప్రజలకు అన్ని వేళలా

# అందుబాటులో ఉంటా

మొదటి పేజీ తరువాయి..

స్వీకరించారు. పెద్ద ఎత్తున ప్రజలు క్యాంప్ కార్యాలయానికి చేరు కున్నారు.ప్రజల సమస్యలను సావధానంగా విన్న మంత్రి సురేఖ సాధ్యమైనంత వరకు సంబంధిత శాఖల అధికారులతో అప్ప టికప్పుడు ఫోన్‌లో మాట్లాడి సమస్య లను పరిష్కరించారు. దీర్ఘకాలం గా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మా ట్లాడుతూ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలున్నా నిర భ్యంత రంగా తనను సంప్రదించవచ్చునని మంత్రి కొండా సురేఖ అన్నారు.



# ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్13, మేజర్ న్యూస్ (సూర్య): ధరణి లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సంబంధిత మండల తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకై ధరణిలో వివిధ స్టేజీ లలో పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. వివిధ మాడ్యులల్లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలు అందజేయాలని, పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరగా ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ నరసిం



హరావు, వివిధ మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కాలనీని అభివృద్ధి చేయండి



**కాలనీకి సిసి రోడ్డు మంజూరు చేయాలి**

**ఎమ్మెల్యే గండ్రకు వర్కింగ్ జర్నలిస్టుల వినతి**

గణపురం,జూన్ 14 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ పరిధిలోని మాధవరావు పల్లి కాలనీ సమీపంలోని జర్నలిస్టు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని జర్నలిస్టు కాలనీలో సిసి రోడ్డు లైన్ ఏర్పాటు చేయాలని గురువారం మండలంలోని గుర్తింపు పొందిన వర్కింగ్ జర్నలిస్టులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని వారు వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా సహకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



### అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ,జూన్12 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అధునాతన పద్ధతిలో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, ఉచిత సౌకర్యాలను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లాలోని రాఘవాపూర్ పరిధిలో గల ఎంపీయూపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలిక వసతుల పనులను పర్యవేక్షించి,సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన మరమ్మతుల పనులు రెండు రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేసి, ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు రావాలని సూచించారు.అలాగే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను,బడి బయట చిన్నారులను బడిలో చేర్చాలని, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో కల్పించేటటువంటి బోధన,తదితర విషయాల పట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అదే విధంగా



పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు.వారితో మీ అందరికీ పాఠ్య, నోటు పుస్తకాలు,యూనిఫాంలు అందాయా? మధ్యాహ్న భోజన పథకం కింద గుడ్లు,పాలు,భోజనం అందిస్తున్నారా? అని కలెక్టర్ అడుగగా,మాకు ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేదని,అన్ని పాఠ్య,నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందాయని,పౌష్టికాహారం అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.ఈ పరిశీలనలో ఆయన వెంట మండల నోడల్ అధికారి కొమురయ్య,సంబంధిత సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి

## 10 లక్షల 44 వేల ఆదాయం

### ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి

గూడూరు జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య ) : వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి 10 లక్షల 44 వేల రూపాయల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు గురువారం ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి విలేకరులతో మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, శ్రీ బి కిరణ్ ఆధ్వర్యంలో వాహనాలకు మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని ఈ బహిరంగ వేలంలో 29 వాహనాలు బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయని, అమ్మిన 29 వాహనాలకు గాను ప్రభుత్వానికి 8,88,000 రూపాయలు రాగా వీటికి జీఎస్టీ రూపంలో 1,56,000/- వచ్చాయని మొత్తంగా 10,44,000/- రూపాయలు ప్రభుత్వానికి రాబడి రావడం జరిగిందని ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, హనుమకొండకి చెందిన సుమారు 120 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సు ఖి రాజేశ్వరి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

వెంకటాపురం నూగూరు జూన్ 13 సూర్య మేజర్ న్యూస్: పెండింగ్ లో ఉన్న తుని కాక బోనస్ సొమ్ములు వెంటనే ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు చెల్లించాల్సిన బోనస్వములు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 30 గ్రామాల తునికా కార్మికులు వందల సంఖ్యలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అటవీశాఖ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తునిగాకు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అటవీశాఖ





సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2016 నుంచి కునికా కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు ఇంతవరకు చెల్లించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో సిపిఐ ఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపుల్లో జరుగుతున్నా జాప్యం జిల్లా అటవీ శాఖ సృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎకౌంట్లో తప్పులు, ఐఎఫ్ఎస్సి కోడ్ మారడం వల్ల కొందరి అకౌంట్లో తుని కాకు బోనస్ సొమ్ములు జమ కాలేదు అని సరిచేసి తునికాకు బోనస్ సొమ్ములుజమ చేస్తామని హామీని ఇచ్చారు. హామీ ఇచ్చి ఆరు నెలలు




గడుస్తున్నా ఇంతవరకు తునికాకు కార్మికులకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో నేటికీ బోనస్ సొమ్ములు జమ కాలేదన్నారు. ఈ ఏడాది తునిగా తునికాకు సేకరించిన కార్మికులకు నెలగడుస్తున్న ఇంతవరకు కార్మికులకు సొమ్ములు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. విషయాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి దృష్టికి ఫోన్లో తీసుకువెళ్లడంతో. రేపు గ్రామానికి ఒకరు చొప్పున డివిజన్ అటవీశాఖ కార్యాలయానికి రావాలని, వారి సమక్షంలో బోనస్ సొమ్ములు చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో ధర్నాను విరమించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు,, కుమ్మరి శ్రీను, నాయకులు దామోదర్, కట్ల నరసింహ చారి, 30 గ్రామాల తునికాకు కార్మికులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్యకు గజమాలతో ఘన సన్మానం

## ఇనగాల ఆధ్వర్యంలో విజయోత్సవ అభినందన సభ

## హాజరైన ఎమ్మెల్యేలు రేవూరి కడియం

పరకాల రూరల్ జూన్ 13 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారు లలిత కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి 32,000 మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించిన శుభ సందర్భంగా గురువారం పరకాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూడా చైర్మన్ ఇన గాల వెంకటరామిడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి విజయోత్సవ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అభినందన సభకు ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి



రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చప్పట్ల ధ్వనులతో స్వాగతం పలికారు. నూతనంగా ఎంపికై పరకాల కు వచ్చిన ఎంపీ కడియం కావ్యం పలువురు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు గజమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేసిన మండల నాయకులకు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారు అన్నారు ఇదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించి



గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచేలా చేసుకోవాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గ్రామాలలో వర్గ పోరు రాజకీయాలు చేయకూడదని అలాంటివి మా దృష్టికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదు అని ఎంతటి వారినైనా ఉపేక్షించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ భీమ గాని సౌజన్య పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ. జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనార్టీ సంఘం నాయకులు బూత్ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన



జనగామ, జూన్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఆర్ఎంపి,పి.ఎం.పి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ జనగాం జిల్లా పాలకుర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణు, సోమేశ్వర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన జనగామ లో వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని తమ సమస్యల పరిష్కారం కోసం కలిసినట్టు తెలిపారు.తమ సమస్యలను తెలపగానే వెంటనే స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.దీంతో సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు జూన్ 13 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని బొల్లెపల్లి గ్రామపంచాయతీ శివారు సోమ్లు తండా కు చెందిన బానోత్ బద్రు అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం చనిపోగా యువ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయంగా 8 వేల రూపాయలను అందించారు, ఈ కార్యక్రమంలో యువ స్టార్ యూత్ క్లబ్ సభ్యులు బానోత్ యశ్వంత్, కళ్యాణ్, సారయ్య, రాజు, రాజేందర్, రవి,శశి, రాజేష్,తదితరులు పాల్గొన్నారు .

# మీలో ఒక్కడిగా ఉంటా మీ కష్టాల్లో పాలు పంచుకుంటా




## కార్మికులు సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

## మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ ,జూన్ 13, మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో హమాలీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం లో ఉన్నా,లేకున్నా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమంగా ధ్యేయంగా నిరంతరం పని చేస్తానని అన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం అనేక సంఘాలతో నిరంతరం మాట్లాడి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తున్నానని, మీ యొక్క సమస్య లకు కూడా పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్మి కుల కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో హనుమకొండ జిల్లాలో సుమారు రూ.6 కోట్లు విలువచేసే భూమిని కార్మిక సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించామని పేర్కొన్నారు. గతంలో కార్మికుల కోసం మే మాస ఉత్సవాలను 30 రోజులు నిర్వహించమని, ఈ సంవత్సరం ఎలక్షన్ కోడ్ ఉన్నందు వల్ల మూడు రోజులు మాత్రమే తెలిపారు. గతంలో నిర్వహించిన మే మాసోత్సవం కార్యక్రమాలను గురించి కెసిఆర్ అడిగి తెలుసుకున్నారని, అది విన్నప్పటినుండి కార్మికుల కోసం వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాల రూపొందించారని అందులో భాగంగా 33 జిల్లాలలో కార్మిక భవన నిర్మాణల కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. కార్మికుల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు, వారి యొక్క పిల్లల చదువుల కోసం ఆర్థిక అవసరాలు తీర్చడానికి ఎంతగానో ఈ సంఘాలు ఉపయోగపడతాయని, వారికి తనవంతుగా చేయూతను అందిస్తానని తెలిపారు. ఆటో కార్మికులు, తాపీ మేస్త్రి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రిక్షా కార్మికులు,పేపర్ బాయ్స్, షాప్ లో పని చేసేటువంటి కార్మికులు, హోటల్స్ లో పని చేసేటువంటి కార్మికులు ఇలా అనేక సంఘాలతో మమేకమై పనిచేస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం తోడ్పడుతున్నానని అన్నారు. ఎవరు ఇబ్బందుల్లో ఉన్న మీకు అండగా ఉండి, మీలో ఒక కుటుంబ సభ్యుడిగా కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని అన్నారు. మీ సమస్యలను కూడా ఓనర్స్ దృష్టికి తీసుకువెళ్లి హమాలీల కూలీల రేట్లు పెంచేందుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏంజాల మల్లేశం, మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ్, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షులు గోంగళ్ల వెంకన్న, కార్యదర్శి సన్నబోయిన రవి,కార్య వర్గ సభ్యులు మల్లేష్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు,దేవేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

